# బీహార్ ఎన్నికల కోసం బీజేపీ ముందస్తు కసరత్తు

## దేశ ప్రగతిలో బీహార్ వాసులదే కీలక పాత్ర

కంటోన్మెంట్ :మార్చి 23ప్రజా కలం ప్రతినిధి: బీహార్ వాసులు దేశ అత్యున్నత పదవుల్లో నిలిచి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని కేంద్ర మాజీ మంత్రి షాన్వాజ్ హుస్సేన్ స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని కంటోన్మెంట్ నియోజకవర్గ తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన బెంగాల్ దివస్ 2025 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

కష్టపడే తత్వం బీహార్ వాసుల డీఎన్ఏలో ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో పనులు చేయడం మొదలు, వ్యాపారం, దేశంలోనే అత్యున్నత ఐఏఎస్,ఐపీఎస్ లుగా ఎదిగి సేవలు అందిస్తున్నా రాని గుర్తు చేశారు. దేశాన్ని నడిపించేందుకు బీహార్ వాసులు పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రతి పరిశ్రమలో బిహారి వాసులదే కీలకపాత్ర ఎంపీ ఈటల యూపీ,బెంగల్ కంటే బీహార్ వారే




తెలంగాణలో అధికాంగా ఉన్నారని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ వెల్లడించారు. బీహార్ కు చెందిన ఐఏఎస్ లు తెలంగాణలో పని చేస్తున్నారని గుర్తు చేశారు.మల్కాజిగిరి మినీ ఇండియాని స్పష్టం చేశారు.బీహార్ వారు లేకుంటే కన్స్ట్రక్షన్, పరిశ్రమలు సాగే పరిస్థితి లేదన్నారు.

బీహార్ అభివృద్ధి కోసం ప్రధాని ప్రత్యేకంగా నిధులు కేటాయించి వారికి అండగా నిలిచారని స్పష్టం చేశారు.2047 భారత్ ప్రపంచ ఆర్థిక శక్తిగా అవుతరిస్తుంది.ఆపదలో ఆదుకునేది తెలంగాణ అని, తెలంగాణ ప్రేమ ఏంటో బీహార్ ప్రజలు రుచి చూశారని పేర్కొన్నారు. బీహార్,ఏపీకి ఎంత సాయం చేశారో నిధులు కేటాహింపు చెబుతుందన్నారు. బీహార్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని,ఇటు తెలంగాణలో అధికారం చేపడతామని జోష్యం చెప్పారు.ఈ వేడుకల్లో బిజెపి నాయకులు మల్లారెడ్డి,ప్రేమెందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ లాల్ ప్రసాద్ గుప్తా, భరత్ కుమార్ సుభాష్ అగర్వాల్ సంజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లు గుల్ల చేసిన దొంగలు

## బోయిన్ పల్లి లో భారీ చోరీ

కంటోన్మెంట్:మార్చ్ 23 ప్రజా కలం ప్రతినిధి

బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ చోరీ వెలుగు చూసింది.తల్లి చనిపోవడంతో సొంత గ్రామము కు వెళ్లగా దొంగలు తమ ఇంటిని కొల్లగొట్టారని బాధితులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంట్లో ఉన్న 24 తులాల బంగారు ఆభరణాలు, కిలో వెండి రూ.12 వేల నగదు దోచుకు పోయినట్లు పోలీసులకు తెలిపారు.బోయిని పల్లిలోని సంచారపురి కాలనీలో నివాసముంటున్న అంజిరెడ్డి తల్లి చనిపోవడంతో ఈనెల 17న మెదక్ లోని చిన్న శంకరం పేట మండలం కామారం గ్రామానికి తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లాడు. కాగా అంజిరెడ్డి ఇంట్లో అద్దెకు ఉంటున్న వారు ఇంటి తాళాలు పగుల గొట్టి ఉండటాన్ని గుర్తించి ఆయనకు సమాచారం అందించారు.వెంటనే అంజిరెడ్డి ఊరి నుంచి బోయిన్ పల్లికి చేరుకుని చూడగా, ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. ఇంట్లోని బీరువా పగుల గొట్టి అందులోని 24తులాల బంగారు ఆభరణాలు, కిలో వెండి, రూ.12వేల నగదు అపహరణకు గురైనట్లు బోయిన్ పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సంఘటన స్థలం చేరుకొని పరిశీలించారు. కొన్ని క్లూస్ సేకరించినట్లు పోలీసులు తెలిపారు.ఇంటి చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు అర్ధరాత్రి వేళ ఇంట్లోకి ప్రవేశించినట్లు సీసీ కెమెరాలలో నమోదు అయినట్లు పోలీసులు వెల్లడించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# క్రీడలు స్నేహాభావని పెంపొందించి, శారీరక మానసిక ఆరోగ్యానికి అవసరం:కొలన్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని హరి హర ప్రాజెక్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ కమ్యూనిటీ క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... క్రీడలు స్నేహాభావని పెంపొందించి, శారీరక మానసిక ఆరోగ్యానికి అవసరమని అన్నారు. యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్న రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, క్రికెట్ క్రీడాకారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని రోడమేస్త్రి నగర్ లో షేక్ నయాబ్ రసూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడమేస్త్రి నగర్ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం ప్రజలు ఉపవాసాలు ఉంటూ అల్లా ఆశీస్సులు పొందుతారని కొనియాడారు. అల్లా అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు, తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో షేక్ నయాబ్ రసూల్, ఖాదర్, జమీల్, మహమ్మద్ అఫ్రోజ్, సాజిద్, ముబాబషీర్, ఖదీర్, బాబ్బ, ఆజార్, ముస్లిం సోదరులు, కాలానివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) 128 – చింతల్ డివిజన్ రంగా నగర్ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం నందు నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి వెల్ఫేర్ అసోసియేషన్ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై శ్రీ సీతారామాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... స్వామివారి దర్శనం, ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బండారు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి జన్ను లక్ష్మణ్ రావు, కోశాధికారి సరోజ, సత్యనారాయణ, రాం ప్రసాద్, గుమ్మడి రామకృష్ణ, ఆనంద్, కరుణాకర్, ఎళ్లప్ప, హన్మంత్ రావు, రాఘవులు, శాంత, పద్మజా రెడ్డి, దుర్గయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.






# నిత్య వ్యాయామంతో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత చేకూరుతాయి

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) 132 – జీడిమెట్ల డివిజన్ పరిధి రుక్మిణీ ఎస్టేట్ నందు గల పార్క్ లో 11 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన "ఓపెన్ జిమ్" ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈసంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ..... ఆహ్లాదకర వాతావరణంలో కాలనీ వాసులకు ఉపయోగపడేలా ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, నిత్య వ్యాయామంతో మనం శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను పొందుతామన్నారు. ఈకార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు, రుక్మిణీ ఎస్టేట్స్ అధ్యక్షులు శేఖర్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షులు నర్సింహులు, ప్రేమానందం, కోశాధికారి ప్రదీప్, సభ్యులు శంకర్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సోశలిస్ట్ రాజ్య స్థాపన భగత్ సింగ్ ధ్యేయం

## నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలి, దేశ భవితను కాపాడాలి

### :అఖిల భారత యువజన సమాఖ్య మండల అధ్యక్షులు గోధ వెంకటేష్ యాదవ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ఆదివారం 94వ భగత్సింగ్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ భగత్సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోధా వెంకటేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం మాట్లాడుతూ... సమసమాజ స్థాపనే ధ్యేయంగా, సోషలిస్టు రాజ్య స్థాపన కొరకు తన ప్రాణాలర్పించిన యోధుడు షహీద్ భగత్ సింగ్ అన్నారు, తదనుగుణంగా నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డ్రగ్స్ పై కఠిన చర్యలు తీసుకొనందువల్ల యువత పేడతోవ పడుతున్నారని, వారికి సరైన అవగాహన కల్పించి ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తే యువత చెడుతోవలో వెళ్లకుండా రేపటి దేశ అభివృద్ధి పదానికి బాసటగా నిలుస్తారని తెలిపారు. దేశ భవితకు పట్టు కొమ్మలైన యువత నేడు దేశ భక్తిని విస్మరించి దైవ భక్తికి లోనౌతున్నారని దాని వల్ల భక్తి ముక్తిని ఇస్తుందోలేదో తెలియదుగానీ ప్రజలకు భక్తిని ఇవ్వలేదన్నారు, అందువల్ల ఊకదంపుడు ఉచితాలను మాని ఉపాధి కల్పించాలని అందువల్లే దేశ ఆర్థిక వ్యవస్థ బాగుంటుందని వివరించారు. కుల మత వర్గ వర్ణ ధనిక పేద తేడా లేని సమసమాజ నిర్మాణం జరగాలంటే సోషలిస్టు రాజ్య స్థాపనతోనే వస్తుందని ఆరోజే భగత్ సింగ్ కు నిజమైన నివాళులు అర్పించిన వారమౌతామని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కత్తుల దుర్గయ్య, జార్జ్, శ్రీనివాస్, భీమేశ్, సిపిఐ AIYF నాయకులు పి.నర్సయ్య, బాబు రావు, రాములు, హరినాథ్ రావు, యాదయ్య, ఆవుల కృష్ణ, వంగాళ శ్రీనివాస్, సహాదేవ రెడ్డి, యాదగిరి, సామ్యూల్, ఇమామ్, జంబూ, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారులి

# ఘనంగా తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు



తుర్కపల్లి, మార్చి 23(ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం తుర్కపల్లి మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ సొన్నాయల రఘు, మండల ఉపాధ్యక్షులు జేరిపోతుల చంద్రన్న ఆయన ను కలిసి శాలువాలు కప్పి బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు




# ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను కలిసిన మాల మహానాడు నాయకులు

వలిగొండ మార్చి 23 ప్రజాకలం:ఇటీవల నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను ఆదివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మాళమహా నాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగ్ రావు,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి,సీనియర్ నాయకులు రాపోలు పవన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడి జన్మదిన వేడుకలు




తుర్కపల్లి, మార్చి 23(ప్రజా కలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో తుర్కపల్లి మండల ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు మోత్కుపల్లి రవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాగయ్య పల్లి మాజీ ఎంపీటీసీ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బూసి మహేష్ లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ముఖ్య సంతోష్ నాయక్ క్రాంతి నగేష్,విజయ కుమార్,భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

# భగత్ సింగ్ కు ఘన నివాళి...

తుర్కపల్లి, మార్చి 23(ప్రజా కలం ప్రతినిధి)

సామ్రాజ్యవాదం, మతోన్మాదంపై పోరాడటమే భగత్ సింగ్ మనమిచ్చే ఘన నివాళి అని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆఫీసులో 94వ వర్ధంతి సందర్భంగా మాట్లాడుతూ వందేళ్ల క్రితం బ్రిటిష్ సామ్రాజవాదానికి వ్యతిరేకంగా బ్రిటిషర్ల దోపిడీ,పీడనల నుండి విముక్తి కావాలని 23 సంవత్సరాల అతి చిన్న వయసులో వారిని ఎదిరించి భారతదేశ ప్రజల హృదయాల్లో స్వాతంత్ర్యకాంక్షను రగిలించిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అయన స్నేహితులు రాజ్ గూర్,సుఖ్దేవ్ లు అని వారి స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి నేడు వెర్రిపుంతలు తొక్కుతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నాడు భగత్ సింగ్ కేవలం బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి విముక్తి పొందడమే కాకుండా స్వాతంత్ర్య అనంతరం స్వదేశి దోపిడీ,పీడనల నుండి విముక్తి కావాలని కోరుకున్న ఏకైక స్వాతంత్ర ఉద్యమకారుడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొక్కొండ లింగయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తలారి మాతయ్య మహిళా సంఘం మండల కార్యదర్శి ఆవుల కలమ్మ సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం కోట దాసు తదితరులు పాల్గొన్నారు






## మెడికవర్ హాస్పిటల్, ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా యావాపూర్ తండా లో ఉచిత మెగా మెడికల్ వైద్య శిబిరం

యాదాద్రి భువనగిరి: మార్చ్ 23 ( ప్రజా కలం ప్రతినిధి)

మెడికవర్ ఆస్పటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం రోజు యావపూర్ తండాలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన మెడికల్ క్యాంపులో అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. జనరల్ చెకప్ లతో పాటు మహిళల కోసం ప్రత్యేకంగా క్యాన్సర్ స్క్రీనింగ్ (సర్వైకల్, బ్రెస్ట్ క్యాన్సర్), ల్యాబ్ టెస్టులు, ఈసీజీ, 2డీ ఎకో, ఐ చెకప్ కూడా వైద్యులు చెక్ అప్ చేశారు, చెకప్ ల తర్వాత పేషెంట్లకు మెడిసిన్ కూడా అందించారు, ఈ మెడికల్ క్యాంప్ లో పాల్గొన్న డీఎంహెచ్ఓ డా. మనోహర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. శిల్పిని, ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ సీ డీ డా. సుమన్, మెడికల్ ఆఫీసర్లు.. భువనగిరి జిల్లా పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు నియోజక వర్గ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలక్టర్, మెజిస్ట్రేట్ ఐ ఏ ఎస్ హనుమంత్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సంకెళ్ల మైసమ్మ బోనాల జాతర ఉత్సవాలు

### అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి మార్చ్ 23, (ప్రజా కలం ప్రతినిధి)

మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామంలో శ్రీ సంకెళ్ళ మైసమ్మ బోనాల జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి .ఈ సందర్భంగా



గ్రామస్తులు బోనాలతో డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి వడి బియ్యం సమర్పించుకున్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ ప్రాంతాలను కిక్కిరిసిపోయింది మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి అమ్మవారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడ్డుల ప్రభాకర్ రెడ్డి, పాటి సుధాకర్ రెడ్డి ,నోముల మాధవరెడ్డి, బండి కృష్ణ, పాల్గొన్నారు.

## కొబ్బరి బోండాల దుకాణం నుండి హెూటల్లు పెట్రోల్ బంకుల దాకా కాంగ్రెస్ నాయకులు వసూళ్ల పర్వం

**"ఎమ్మెల్యే అనుచర్ల ఆగడాలకు హద్దులేదా.......**

**"కాంగ్రెస్ ప్రభుత్వం కబ్జాలకు దౌర్జన్యాలకు కేరాఫ్ అడ్రస్.......**

**"బిజెపి యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్.......**

యాదగిరిగుట్ట, మార్చి 23 ( ప్రజా కలం ప్రతినిధి )

ఆదివారం రోజు బిజెపి పట్టణ కార్యాలయంలో ప్రెస్ మీట్ లో కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కబ్జాలకు దౌర్జన్యాలకు వసూళ్లకు కేరాఫ్ అడ్రస్ గా ఆలేరు నియోజకవర్గం మారింది ఎందుకంటే గత ప్రభుత్వం యాదాద్రి అభివృద్ధిలో భాగంగా ఇల్లు కోల్పోయినటువంటి నిర్వాసితులకు అంజనపురి కాలనీలో ప్లాట్లు కేటాయిస్తే ఆ యొక్క ప్లాట్లను ను కూడా కబ్జా చేయడం జరిగింది. కొబ్బరి బొండాల దుకాణం నుండి హెూటల్లు పెట్రోల్ బంకుల దాకా కాంగ్రెస్ నాయకుల వసూళ్ల పర్వం కొనసాగుతుంది నిన్నటికి నిన్న కొత్తగా నిర్మిస్తున్నటువంటి HP బంక్ యజమాని నీ కూడా ఇద్దరు కాంగ్రెస్ కౌన్సిలర్లు 5 లక్షల రూపాయలు లంచంగా డిమాండ్ చేశారు ఎన్ని అనుమతులు ఉన్న ఏది ఉన్న కచ్చితంగా మాకు పైసలు ఇవ్వాల్సిందే లేనిపక్షంలో నీ బంకు పని నడవదు అని హెచ్చరించారు,మరి గౌరవ ఎమ్మెల్యే కు ఇది తెలిసి జరుగుతుందా తెలువక జరుగుతుందా ఈ యొక్క ప్రజలకు మీరు వివరణ ఇవ్వాలి ఇలాంటి దౌర్జన్య రాజకీయాలు కబ్జా రాజకీయాలు మీరు మానకపోతే భారీ ఎత్తున ఉద్యమిస్తామని కర్రె ప్రవీణ్ హెచ్చరించారు, అలాగే బాదితులు ఎవరు భయపడొద్దు అని బాధితులకు అండగా బీజేపీ పార్టీ ఉంటుంది అని తెలిపారు .ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జిల్లా భానుచందర్ ,పట్టణ ఉపాధ్యక్షులు బంధారపు మల్లేష్ గౌడ్, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు నందోజి నరేష్ ,కిసాన్ మోర్చా అధ్యక్షులు సుడిగు రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు బోడ బుచ్చిబాబు, సీనియర్ బిజెపి నాయకులు రంగసత్యం బెల్దే అశోక్ ,జవహర్ ,మిట్ట వీరేష్, గౌడ్ ఆలేటి కర్ణ ,జగిని నవీన్, ఆకుల దేవేందర్, బొమ్మ నరేష్, భోగా అజయ్, సంద ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.




# ఈ నేల 27న నిర్వహిస్తున్న పాదయాత్రను జయప్రదం చేయండి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు

భూదాన్ పోచంపల్లి

మార్చ్ 23, (ప్రజా కలం ప్రతినిది)

ఈనెల 27న పెద్దరావులపల్లి నుండి భూదాన్ పోచంపల్లి పట్టణం వరకు ధ్వంసమైన రోడ్డును బాగు చేయాలని, డబల్ రోడ్డు వేయాలని, మండలంలోని వివిధ గ్రామాల్లో, పట్టణంలోని వివిధ వార్డులలో ఉన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పాదయాత్ర నిర్వహించి, తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహా ధర్నా ను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. ఆదివారం భూదాన్ పోచంపల్లి పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో మండల, పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం




మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ పోచంపల్లి నుండి భువనగిరి జిల్లా కేంద్రానికి పోవడానికి ముఖ్యమైన రోడ్డు రేవనపల్లి, గోస్కొండ, పెద్దరావులపల్లి మీదుగా భువనగిరికి పోయే రోడ్డు మొత్తం గుంతలు పడి కంకర తేలి ప్రయాణికులు ఇబ్బందులు పడుతూ ప్రమాదాల గురవుతున్నారని అన్నారు.ఈరోడ్డును బాగు చేయాలని కోరుతూ పెద్దరావులపల్లి నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని, మండలంలో, పట్టణంలో ప్రజలు అనేక రకాలైన సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రధానంగా ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్స్, లింకు రోడ్లు లాంటి అనేక రకాలైన సమస్యలను పరిష్కరించాలి మహాధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాలో ప్రజలందరు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహా కోరారు.

ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ మాజీ జిల్లా కమిటీ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, మండల పట్టణ కమిటీ సభ్యులు జంగయ్య, వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పొన్నమోని కృష్ణ, జంగారెడ్డి, బిక్షపతి, పుష్పలత, కమలమ్మ, అశోక్, రాజయ్య, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## 1000 కోట్లతో వరంగల్ కార్పొరేషన్ బడ్జెట్

వరంగల్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) 2025?26 ఆర్థిక సంవత్సరానికి భారీ బడ్జెట్ ను ప్రతిపాదించింది. గతేడాది రూ.650.12 కోట్లతో గ్రేటర్ బడ్జెట్ పెట్టగా.. ఈసారి అంచనాలు భారీగా పెంచేసి రూ.1071.41 కోట్లతో ముసాయిదా బడ్జెట్ ప్రవేశ పెట్టారుఇందులో రూ.337 కోట్ల 38 లక్షలు సాధారణ పన్నుల ద్వారా, రూ.728 కోట్ల 10 లక్షలు వివిధ గ్రాంట్ల ద్వారా, రూ 600 కోట్లు డిపాజిట్లు, అడ్వాన్సుల ద్వారా సమకూరుతాయని అంచనా వేశారు. ఈ బడ్జెట్ సమావేశంలో రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పరకాల, వర్ధన్నపేట, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.బల్దియా సొంత ఆదాయం ద్వారా వచ్చే 337 కోట్ల 38 లక్షల రూపాయలలో 100 కోట్ల రూపాయలు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది జీతభత్యాలు, 29 కోట్ల 92 లక్షల రూపాయలు పారిశుధ్య నిర్వహణకు వినియోగించనున్నారు. మరో 34 కోట్ల 30 లక్షల రూపాయలు విద్యుత్తు చెల్లింపులు, 33 కోట్ల 74 లక్షల రూపాయలు గ్రీన్ బడ్జెట్, 41 కోట్ల 5 లక్షల రూపాయలు ఇంజనీరింగ్ విభాగానికి కేటాయించారు. 21 కోట్ల 15 లక్షల రూపాయలు సాధారణ నిర్వహణకు, కోటి 40 లక్షల రూపాయలు టౌన్ ప్లానింగ్ కోసం, కోటి 50 లక్షల రూపాయలు డిజాస్టర్ రెస్పాన్స్ కొరకు కేటాయించారు.విలీన గ్రామాలు, బలహీనవర్గాలు నివసించే ప్రాంతాల్లోని స్లమ్ ఏరియాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.24 కోట్ల 77 లక్షలు, అలాగే ప్రజా సౌకర్యాల కల్పన, పార్కుల అభివృద్ధి, జంతువధ శాలలు, వీధి వ్యాపారులు, వెండింగ్ జోన్లు, ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు రూ. 10 కోట్ల 40 లక్షలు, వార్డుల వారీగా అత్యవసర అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.39 కోట్ల 15 లక్షలు కేటాయించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న రూ.187 కోట్ల స్టాంప్ డ్యూటీ ఫండ్స్ ను ముఖ్యమంత్రి మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా ఆ బడ్జెట్ పారిశుద్ధ్య కార్మికులు, ఎలక్ట్రికల్ వర్కర్ల జీతభత్యాలు పెంచడానికి స్లమ్ ఏరియాల అభివృద్ధికి 1/3 బడ్జెట్ కేటాయించేందుకు తోడ్పడిందన్నారు.గ్రేటర్ వరంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారని, రాష్ట్ర రెండో రాజధానిగా డెవలప్ చేస్తున్నారని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ అభివృద్ధిలో మనమంతా భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగరాన్ని అన్నివిధాలా సుందరంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో టెల్ పార్క్ , విమానాశ్రయం, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, స్ట్రోమ్ వాటర్ డ్రైన్, ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాజకీయాలకతీతంగా వరంగల్ నగరాభివృద్ధికి అందరు సమష్టిగా కృషి చేయాలని కోరారు.గ్రేటర్ వరంగల్ పాలకవర్గం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన 13 విలీన గ్రామాలున్నాయని, వాటిని అభివృద్ధి పరిచేలా నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా 25 వ పెళ్లిరోజు వేడుకలు

శామీర్ పేట / మార్చి 23 ( ప్రజా కలం ప్రతినిధి ) :

25 వ పెళ్లిరోజు వేడుకలను ఆత్మీయుల మధ్య ఘనంగా



నిర్వహించారు. శామీర్ పేట మండలం దేవరయాంజల్ గ్రామానికి చెందిన కట్ట కవిత – శేఖర్ దంపతులు 25వ పెళ్లిరోజు వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. శామీర్ పేట కట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. బంధువులు, ఆత్మీయుల మధ్య ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకలను ఆ దంపతులు జరుపుకున్నారు. కట్ట శేఖర్ దేవరయాంజల్ గ్రామంలో అన్నదానాలు చేయడంలో ఎప్పుడు ముందుంటాడని మిత్రులు ఆయను పొగడ్తలతో ముంచేత్తుతు అభినందనలు, పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న రాష్ట్ర అప్పులు

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో అప్పులు ఒక ముఖ్యమైన అంశంగా ఉన్నాయి. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్తో కలిపి ఉన్న అప్పుల్లో తెలంగాణ వాటా రూ. 1.52 లక్షల కోట్లుగా నిర్ణయించబడింది. అప్పటి నుంచి వివిధ ప్రభుత్వాలు అభివద్ధి పనులు, సంక్షేమ పథకాల కోసం అప్పులు తీసుకుంటూ వచ్చాయి. 2023-24 ఆర్థిక సంవత్సరం నాటికి తెలంగాణ రాష్ట్ర స్థూల ఉత్పత్తి సుమారు రూ. 15 లక్షల కోట్లుగా ఉందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాలు సూచిస్తున్నాయి. అయితే, అప్పుల స్థాయి గురించి ఖచ్చితమైన సమాచారం రాష్ట్ర బడ్జెట్ ప్రకటనలు, కాగ్(కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) నివేదికల ద్వారా తెలుస్తుంది. 2025-26 బడ్జెట్లో తెలంగాణ మొత్తం వ్యయం రూ. 3,04,965 కోట్లుగా ప్రకటించబడింది. ఇందులో అప్పుల గురించి స్పష్టమైన ప్రకటన చేశారు. 2026 మార్చి నాటికి తెలంగాణ అప్పులు రూ.5,04,814 కోట్లకు చేరుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత 15 నెలల్లో రూ. 1.52 లక్షల కోట్ల అప్పు చేసింది.తెలంగాణ అప్పుల భారం ఒక వివాదాస్పద అంశంగా ఉంది. 2014లో విభజన సమయంలో రూ.1.52 లక్షల కోట్ల అప్పులతో ప్రారంభమైన రాష్ట్రం, 2025 మార్చి నాటికి రూ.5.04 లక్షల కోట్ల అప్పుల స్థాయికి చేరినట్లు చెబుతున్నారు. ఇందులో గత ప్రభుత్వం హయాంలో కాళేశ్వరం వంటి పెద్ద ప్రాజెక్టుల కోసం తీసుకున్న అప్పులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత 15 నెలల్లో రూ. 1.52 లక్షల కోట్లు అప్పుగా తీసుకున్నట్లు విమర్శలు ఉన్నాయి. అయితే, ఈ అప్పుల్లో ఎంత భాగం అభివద్ధికి, ఎంత సంక్షేమ పథకాలకు ఉపయోగపడిందనేది స్పష్టమైన లెక్కలు లేకుండా చర్చనీయాంశంగా ఉంది.ప్రతి నెలా రూ. 6,500 కోట్లు అప్పులు, జీతాల కోసం ఖర్చు చేయబడుతుందని, మిగిలిన రూ. 12,000 కోట్లు అభివృద్ధి మరియు ఇతర అవసరాలకు వినియోగించబడుతుందని అంచనా. అప్పులు 33-35% ఉండవచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు, ఇది ఆర్థిక శాస్త్రపరంగా ఆమోదయోగ్యమైన స్థాయిలో ఉన్నప్పటికీ, దీర్ఘకాలంలో ఆదాయ వనరులు పెంచకపోతే భారంగా మారవచ్చు. 2025-26 బడ్జెట్లో తెలంగాణ మొత్తం వ్యయం రూ.3,04,965 కోట్లుగా ప్రకటించబడింది. ఇందులో ఆరు గ్యారంటీలు (సంక్షేమ పథకాలు), విద్య, వైద్యం, వ్యవసాయం, మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వబడింది. రాష్ట్రం తన ఆర్థిక వ్యవస్థను 2035 నాటికి రూ. 1 ట్రిలియన్ (సుమారు రూ. 83 లక్షల కోట్లు) స్థాయికి చేర్చాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. దీనికి ఐటీ, పారిశ్రామిక వద్ధి, మరియు వ్యవసాయ ఆధునీకరణ కీలకం కానున్నాయి.

అప్పుల భారం: అప్పులు పెరుగుతున్నప్పటికీ, వాటిని సమర్థవంతంగా ఉపయోగించి ఆదాయ వనరులను పెంచడం ఒక సవాలు.



సంక్షేమం ఖా టఅభివృద్ధి: సంక్షేమ పథకాలకు భారీగా ఖర్చు చేస్తూ, అభివృద్ధి పనులకు నిధుల కొరత ఏర్పడకుండా సమతుల్యం చేయడం అవసరం.

ప్రాంతీయ అసమానతలు: హైదరాబాద్ కేంద్రీకృత ఆర్థిక వృద్ధి ఉన్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి మందగించడం ఒక సమస్య.

# కాళేశ్వరాన్ని చతికిలపడుతోందా... పడేస్తున్నారా?

కరీంనగర్:నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వారి పర్యవేక్షణలో రెండు అడుగులు కుంగిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును మళ్లీ కట్టాలని అంటున్న ఈ తరుణంలో తెలంగాణలో వ్యవసాయ రంగానికి, తాగునీటికి ఇబ్బందికరంగా మారే పరిస్థితులు వచ్చే అవకాశముందని కాంగ్రెస్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ శాసన సభలో ప్రకటన చేయడం చర్చకు దారి తీసింది. అంటే కాళేశ్వరం గొప్పతనాన్ని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకున్నట్లేననే ప్రచారానికి బీఆర్ఎస్ పార్టీ వర్గాలు తెరలేపారు. అయితే ఆ ప్రకటన ఏ సందర్భంలో చేశారు. ఎందుకు ఒక ఎమ్మెల్యే ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేయించిందనే విషయమై సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది.కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన ప్రధాన బ్యారేజీ మూడు గేట్లు కుంగిపోవడంతో ప్రమాదకరమని భావించి, గద్దెనెక్కిన కొన్ని రోజుల వ్యవధిలోనే బ్యారేజీలో ఉన్న నిలువనీటిని పూర్తిగా విడిచిపెట్టారు. ఇది తొందరపాటు చర్య అని బీఆర్ఎస్ తీవ్రంగా ప్రభుత్వంపై విరుచుకుపడింది. కాంగ్రెస్



ప్రభుత్వం ఈ విషయంలో కుట్రపూరితంగా వ్యవహరించిందని, మూడు గేట్లు కుంగిపోవడం వల్ల జరిగే నష్టం ఏమిలేదని, వాటిని మరమ్మతు చేస్తే సరిపోతుందని బీఆర్ఎస్ నాయకులు నెత్తినోరు మొత్తుకున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీస్టేజీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా పిలువబడే ఈ ప్రాజెక్ట ఇలాగే కొనసాగితే అపర భగీరథుడని కేసీఆర్ పేరు చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోతుందని, లేనిపోని ఆరోపణలు చేస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు జరిగాయని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రచారమని ఆరోపించారు. అయితే ఒకవైపు ఈ విషయమై ట్రిబ్యునల్ ప్రాజెక్టు నిర్మాణంలో బాధ్యులైన వారందరినీ ప్రశ్నించే ప్రక్రియ నడుస్తుండగా, మరోవైపు ఈ ప్రాజెక్టు గేట్ల మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేసి నీటి నిలువ చేయకుంటే సాగు, తాగు నీటి సమస్యలు తలత్తే అవకాశాలు ఉన్నాయని తన అభిప్రాయం వ్యక్తం చేసింది.ప్రాజెక్టు ఎత్తిపోతల మూలంగా గోదావరి ఎగువ ప్రాంతంలో నీటి సమస్య లేకుండా జలకళ ఉట్టిపడింది. అలాగే భూగర్భ జలాలు పెరిగి సాగుకు సమస్య లేకుండా చేశాయి. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు చతికిల పడడంతో నీరు ఎతిపోసే అవకాశం లేకుండా పోవడంతో జలశయాల్లో నీటి మట్టం రోజురోజుకు తగ్గుముఖం పట్టడం వల్ల ఆందోళనకు కారణమవుతోంది. గత రబీ, ఖరీఫ్ సీజన్లలో నీటి సమస్య పెద్దగా కనిపించలేదు. ప్రస్తుత రబీకి పంట పొలాలకు నీరందించడమే కాకుండా తాగునీటికి కూడా సమస్యగా పరిణమించవచ్చని భావిస్తున్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు పడుతున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా ప్రస్తుతం వేసవి కాలంలో సమస్యలు తలత్తే అవకాశాలున్నాయని, అందుకు ప్రభుత్వం తీసుకునే చర్యలకు సహకరించాలని ముందస్తు శాశనసభ వేదికగా ఒక ఎమ్మెల్యే ద్వారా దీనికి సంబంధించి ఒక ప్రకటన విడుదల చేయడం వెనుక ఆంతర్యం బోధపడుతోంది. ఈ ప్రకటన ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనాన్ని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుందనే ప్రచారానికి ఊతమిచ్చినట్లైంది. ఇప్పటి వరకు కాళేశ్వరం ప్రాజెక్టు లోపభూయిష్టమని, పనికిరాని ప్రాజెక్టు కట్టి ప్రజల నెత్తిన అప్పుల భారం మోపారని, ప్రాజెక్టు ఆగిపోయినా అనుకున్న స్థాయిలో సాగుతో పాటు ఎక్కువ దిగుబడి వచ్చిందని ప్రచారం చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు శాశనసభ సమావేశాల్లో ఒక ఎమ్మెల్యేతో ఇలాంటి ప్రకటన చేయించడానికి కారణాలేమై ఉంటాయని చర్చ మొదలయ్యింది. నిజంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం మూలంగా సాగుబడి ఎక్కువైందా, తాగునీటి సమస్య పూర్తిగా లేకుండా పోయిందా అనే విషయం మళ్లీ చర్చకు దారితీసిందిఅయితే ఈ ప్రాజెక్టు నిర్మాణం, ఎత్తిపోతల ద్వారా ప్రధాన జలాశయాలను నీటితో నింపడమనే ప్రక్రియతో ఎక్కడ చూసినా జలకళ కనిపించిన మాట వాస్తవమే. కాని శ్రీపాదసాగర్(ఎల్లంపల్లి), శ్రీరాంసాగర్ ప్రాజెక్టులకు దిగువ కాళేశ్వరం ప్రాజెక్టు కింద భాగం వరకు కొత్తగా ఒక్క ఎకరానికి ఈ ప్రాజెక్టు మూలంగా నీరు అందలేదని ఆయా ప్రాంతాల రైతులు చెబుతున్నారు. ఎకబిగిన వరుసగా నీటిని ఎత్తిపోసే ప్రక్రియలో తమ భూములకు నీరు